క్లుప్తంగా

పేదలను ఆదుకోవాలి



నర్సంపేట: ప్రభుత్వ భూమిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలు అకాల వర్షానికి నేలమట్టమయ్యాయని, వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కూలిపోయిన గుడిసెలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కాకతీయనగర్ ప్రాంతంలో తాత్కాలిక గుడిసెలు వేసుకోని నివసిస్తున్నట్లు తెలిపారు. వర్షానికి ఇంట్లోని సామగ్రి పూర్తిగా కొట్టుకుపోయినట్లు తెలిపారు. వీరికి తక్షణమే శాశ్వత ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, అశోక్, ఫరీద, సతీష్, విజయ, స్వప్న, బాబు, యాకలక్ష్మి, అనిల్, నారాయణ, గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని నెహ్రూనగర్‌కు చెందిన తక్కళ్లపల్లి యాకయ్య తల్లి ఇటీవల మృతిచెందింది. కాగా నర్సంపేట మండలంలోని మాధన్నపేట చెరువు ఈత సంఘం అధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆయనను పరామర్శించి, రూ.15వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మాజీ ఎంపీపీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, కడారి కుమారస్వామి, గుగులోత్ హరియా, భూక్యా వీరన్న, ఆకుతోట రాజేందర్, చిదురాల శరత్, గత్తరి ఆగయ్య, మాడిశెట్టి భాస్కర్, కరెంట్ సంపత్, కుసుమ దుర్గారావు, కట రఘు, వాసం పాపయ్య, బేతి కన్నయ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన తోటకూరి సాయిలుకు చెందిన పాడిగేదె తన ఇంటి ఎదుట కొట్టంలో నుంచి బయటకు వెళ్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి ఎర్తు రావడంతో పాడిగేదె అక్కడికక్కడే మృతిచెందింది. గతేడాదిసైతం రూ.60వేల విలువైన దుక్కిటెద్దు అదే స్తంభానికి తాకి మృతిచెందిందని అప్పటి నుంచి ఇప్పటి వరకు సంఘటన స్థలంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని తెలిపాడు. మళ్లీ ఆదివారం తెల్లవారు జామున రూ.50వేల విలువ చేసే పాడిగేదె మృతిచెందిందని రైతు సాయిలు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలాన్ని పశువైద్యాధికారి సోమశేఖర్, విద్యుత్ అధికారులు వచ్చి పరిశీలించారు.

సంగెం: మొండ్రాయిలో నేలవాలిన అరటి తోట



నల్లబెల్లి: గుండ్లపహాడ్‌లో నేలకొరిగిన మొక్కజొన్న పంట



నర్సంపేటరూరల్: రాజుపేటలో నేలవాలిన మొక్కజొన్న చేను



చెన్నారావుపేట: పంటను చూపుతున్న మహిళ రైతు శాంతమ్మ



అకాల వర్షం.. అపార నష్టం

అకాల వర్షంతో రైతులు తీవ్రంగా పంట నష్టపోయారు. శనివారం అర్ధరాత్రి వడగళ్లు, ఈదురు గాలులు, వాన బీభత్సం సృష్టించింది. దీంతో జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న, మామిడి, ఇతర కూరగాయల పంటలు ధ్వంసమయ్యాయి. దీంతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. కాగా ఆదివారం ప్రజా ప్రతినిధులు, నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు పంటలను పరిశీలించారు.

- సాక్షి నెట్‌వర్క్



గీసుకొండ: గంగదేవిపల్లిలో దెబ్బతిన్న పుచ్చతోట



రాయపర్తి : మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న తహసీల్దార్, రైతులు



నెక్కొండ: రెడ్లవాడలో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



సంగెం: వంజరపల్లిలో దెబ్బతిన్న సొరకాయ పంట



మంగళవారిపేట శివారులో దెబ్బతిన్న మిర్చి తోట



సంగెం: కాపులకనిపర్తిలో..



ఖానాపురం శివారులో దెబ్బతిన్న టమాట పంట



నర్సంపేట రూరల్: రాజపల్లిలో..



చెన్నారావుపేట: పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నెక్కొండ: పడిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



వర్ధన్నపేట : కట్ర్యాలలో..



ఖానాపురం: కూరగాయల తోట వద్ద రైతులు



గీసుకొండ: విశ్వనాథపురంలో..



ఖానాపురం: రాగంపేటలో విరిగిన విద్యుత్ స్తంభం



నెక్కొండ: ముదిగొండలో పంట నష్టాన్ని అంచనా వేస్తున్న ఏఈ నాగరాజు



దుగ్గొండి: నేలరాలిన మిరప కాయలు



దుగ్గొండి: రాజ్యతండాలో..



చెన్నారావుపేట: మృతి చెందిన గేదె



రోడ్డుపై విరిగిపడిన చెట్టు



దుగ్గొండి: ధ్వంసమైన ఇల్లు



చెన్నారావుపేటలో..



రాయపర్తి: మొక్కజొన్నను పరిశీలిస్తున్న ఏఓ



దుగ్గొండి: విరిగిపడిన 11కేవీ విద్యుత్ స్తంభం

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాయపర్తి : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004–2005 సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహేందర్, అఫ్సర్‌పాషా, లావణ్య, కవిత, నవీన్‌రాజ్, సుమలత, రాజు, రవీందర్, అనిల్, రాజేష్, అఫ్రీన్, అనిత, పూర్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో..

నల్లబెల్లి : మండలంలోని నారక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002–03 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు స్థానిక రైతు వేదికలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని యోగక్షేమాలు తెలుసుకుంటూ ఉద్వేగానికి గురయ్యారు. పాఠశాలలో చదివిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ సమ్మేళనానికి దాదాపుగా 100మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమేష్, రాజు, రాజేష్, యోగేశ్వర్, రవి తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి: గురువులతో పూర్వ విద్యార్థులు



రాయపర్తి: పూర్వవిద్యార్థులతో ఉపాధ్యాయులు

శ్రీమాన్‌కు సన్మానం

రాయపర్తి : బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్‌గా పూసల శ్రీమాన్ ఎన్నిక కావడంతోపాటు ఆదివారం మండలకేంద్రానికి వచ్చిన సందర్భగా ఆదివారం బీజేపీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ పాకనాటి దామోదర్ రెడ్డి, మండల అధ్యక్షుడు వల్లకొండ రవి, అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, నూనె అనిల్, ఎనగందుల శ్రావణ్, పల్లె కుమార్, పెండ్యాల గణేష్, కాగు నవీన్, నూక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాలి



నర్సంపేట రూరల్ : మాధన్నపేటలో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు



దుగ్గొండి: గిర్నిబావిలో రాస్తారోకో..



సంగెం: తిమ్మాపూర్‌లో నేలవాలిన మొక్కజొన్నను పరిశీలిస్తున్న విజయచందర్‌రెడ్డి

వరంగల్ (పర్వతగిరి) : పంట నష్టపోయిన రైతులను ఆదుకోని పరిహారం ఇవ్వాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని గడ్డపార తండాలో దెబ్బతిన్న పంటలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. నష్టపోయిన పంటలకు పరిహారం అందేలా ఎమ్మెల్యే చొరవ చూపాలని అన్నారు. ఆయన వెంట నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అన్నదాతలను ఆదుకోవాలి: ఎంసీపీఐ(యూ)

నర్సంపేట రూరల్ : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎంసీపీఐ(యూ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. నర్సంపేట మండలంలోని మాధన్నపేట శివారులో వడగండ్ల వానతో దెబ్బతిన్న మొక్కజొన్న, తదితర పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నె సాంబయ్య, కేశెట్టి సదానందం, శ్రీనివాస్, కందికొండ సాంబయ్య, అనుమాల రమేష్, వక్కల రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.50వేల పరిహారం చెల్లించాలి: బీజేపీ పరకాల ఇన్‌చార్జ్ విజయచందర్‌రెడ్డి

సంగెం : వడగళ్ల వానకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటకు ఎకరాకు రూ .50వేల పరిహారం ప్రకటించి తక్షణమే రూ.25 వేలు అందించి రైతులను ఆదుకోవాలని బీజేపీ పరకాల ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కాట్రపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో నేలవాలిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేస్తే రైతులకు ప్రయోజకరంగా ఉండేదని ఇప్పటికైనా అమలు చేయాలన్నారు. నష్ట పరిహారం చెల్లించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి రైతులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పాలక్ డాక్టర్ సంతోష్, పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, నాయకులు శ్రీనివాస్, రహమతుల్లా, వెంకన్న, వెంకటేశ్వర్‌రావు, సమ్మిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

పరిహారం కోసం కాంగ్రెస్ రాస్తారోకో..

దుగ్గొండి : అకాల వడగళ్లు, భారీ వర్షానికి నష్టపోయిన రైతులందరికి ప్రభుత్వం వెంటనే పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గిర్నిబావిలో గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ స్తంభించింది. ఈ కార్యక్రమంలో ఎర్రల్లబాబు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, వలస రామ్మూర్తి, ఒలిగె నర్సింగరావు, మాదాసి సాంబయ్య, దంజ్యానాయక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీక్‌లపై కాంగ్రెస్ ఆందోళన



గీసుకొండ : కొమ్మాల బస్‌స్టేజి వద్ద ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు



నెక్కొండ: కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



సంగెం: సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం..



దుగ్గొండి: ప్రధాన రహదారిపై..

సంగెం : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకులపై మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండలంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ బోర్డుపై సీబీఐతో విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, కేశవులు, నాయకులు కుమారస్వామి, మాజీ ఎంపీపీ కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలి

నెక్కొండ : నిరుద్యోగ్యుల జీవితాలతో చెలగాటం అడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పేపర్ లీక్ వ్యవహారానికి బాధ్యుడైన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను తక్షణమే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు డిమాండ్ చేశారు.ఈ మేరకు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పిలుపుతో స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేపర్ లీక్ వ్యవహరంలోని ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్యా తిరుమల్, నాయకులు బండి శివకుమార్, ఈదునూరి సాయికృష్ణ, సింగం ప్రశాంత్, ఈదునూరి దిలీప్, సంగని వెంకన్న, బాదావత్ భీమన్న, బండారి అనిల్‌కుమార్, భూక్యా రవి, కొంగర దినేష్, సంకరి సత్యనారాయణ పాల్గొన్నారు.

లీకేజీలతో విద్యార్థుల జీవితాలు ఆగం

వరంగల్(పర్వతగిరి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో పేపర్ లీకేజీలతో విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలు ఆగమవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని పాలించే హక్కు కేసీఆర్‌కు లేదన్నారు. ప్రజలను పట్టించుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సమావేశంలో అనిల్‌రావు, సొసైటీ డైరెక్టర్ గంగధర్‌రావు, ఎంపీటీసీ మహేంద్ర కుమార్, నాయకులు రాంచందర్, అనిల్, సురేందర్ రావు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : తెలంగాణ రాష్ట్రంలో వివిధ ఉద్యోగాలకు నిర్వహిస్తున్న పరీక్షా పేపర్లు లీక్ కావడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 40లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. వెంటనే టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను, పాలకవర్గాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల ఇంద్రదేవ్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, వలస రామ్మూర్తి, ఒలిగే నర్సింగరావు, కొమ్మ లక్ష్మయ్య, రామారావు, మాదాసి సాంబయ్య, దంజ్యానాయక్ , సర్పంచ్ రాజేశ్వర్‌రావు, కాసర్ల బాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరిగె ప్రవీణ్, పెండ్లి వెంకటేశ్వర్లు, జంగిలి రవి, పాలడుగుల రాజన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండలో..

గీసుకొండ : మండలంలోని కొమ్మాల బస్ స్టాప్ వద్ద వరంగల్–నర్సంపేట రహదారిపై టీపీసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీని నిరసిస్తూ ఆదివారం ధర్నా చేశారు. లీకేజీకి బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తమ పదవులకు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే శనివారం రాత్రి కురిసిన వడగళ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.60 వేల నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీపీ బీమగాని సౌజన్య, జిల్లా, మండల నాయకులు కొండేటి కొమురారెడ్డి, చాడ కొమురారెడ్డి, సాయిలి ప్రభాకర్, దూల వెంకటేశ్వర్లు, మండల కోఆప్షన్ మెంబర్ రహీం, నాగారపు స్వామి, వజ్ర రాజు,ఆరకట్ల సాయి, చేవ్లా నాయక్, వాంకుడోత్ రవి, రాజేందర్, మహేందర్, హేమ, స్వామి, నందనాయక్ తండా కార్యకర్తలు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివిపెట్టిన కూతురు

రాయపర్తి : తండ్రికి కుమార్తె తలకొరివిపెట్టిన సంఘటన మండలంలోని వెంకటేశ్వరపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన సుదగాని రమేష్‌గౌడ్ నెల్లికుదురు మండలం కాచికల్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆయనకు ముగ్గురు కుమార్తెలే కావడంతో పెద్ద కూతురు మౌనిక తలకొరివి పెట్టింది.

మంత్రికి వినతి

రాయపర్తి : మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన శాలివాహన సంఘం సభ్యులు ఆదివారం మంత్రిని కలిసినట్లు తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం విన్నవించగా మంజూరు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ కర్ర సరితారవీందర్‌రెడ్డి, సంఘం గౌరవ అధ్యక్షుడు ఎల్పగిరి ఎల్లయ్య, ఆకారపు సుధాకర్, కల్పగిరి జనార్దన్, ఏనుతుల రాము, కల్పగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

'దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం'

రాయపర్తి : ప్రశ్నించే గొంతుక క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తీన్మార్ మల్లన్న 7200టీం మండల అధ్యక్షుడు గాడిపెల్లి యాకన్న తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు చేస్తున్న అవినీతిని వెలికి తీస్తున్న క్యూ న్యూస్ ఆఫీస్ ఉద్యోగులపై అధికార పార్టీ మంత్రులు దాడిని చేయించినట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి అంబేడ్కర్, మురళి, యాదయ్య, వెంకన్న, సాయిలు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిహారం ఎందుకు ఇవ్వడం లేదు

మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డి

ఖానాపురం : గతంలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు వచ్చిన పరిహారం ఎందుకు ఇప్పించడం లేదని మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మంచిబుద్ధి లేకపోవడంతోనే అకాల వడగళ్ల వర్షాలు కురుస్తున్నాయని మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష, అధికారపక్ష పాత్ర నేనే వ్యవహరిస్తున్నాని చెప్పుకునే ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పరిహారం డబ్బులు కలెక్టర్ ఖాతాలో ఎందుకు మూలుగుతున్నట్లో చెప్పాలని, నీది ఏ పక్షమో అర్థం కాకుండా పోయిందన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, ఎంపీటీసీ పూల్‌సింగ్, ముస్తఫ, మధు, తుమ్మలపెల్లి సందీప్, పురుషోత్తం సురేష్ పాల్గొన్నారు.